

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 15, ఆగస్టు 2025 పేజీలు - 8


# ముమ్మరంగా వానాకాలం సాగు పనులు

### 3.5లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తి

### ఈనెలాఖరుకు మరో 2లక్షల ఎకరాల్లో సాగుకానున్న వరి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లాలో కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో వానాకాలం సీజన్ సాగు పనులు వేగవంతమయ్యాయి. 15 రోజుల వ్యవధిలో రెండు, మూడు భారీ వర్షాలు కురవడంతో రైతుల్లో ఆశలు చిగురించాయి. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి సరైన వర్షాలు కురవలేదు. దీంతో వరి సాగు కోసం నార్లు పోసిన రైతుల్లో నిరాశ నెలకొంది. ప్రధాన పంటలైన వరి, పత్తి, కంది, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసినా ఆశించిన పురోగతి లేకపోయింది. కార్తెలు కరిగిపోతున్నాయి, రోజులు గడిచి పోతున్నా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో అనేక మంది రైతులు వరి సాగుపై ఆశలు వదులుకున్నారు. కొందరు రైతులు తమకున్న నీటి వనరులతో వరి నాట్లు వేసుకుంటున్నా ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు వాగులు, కుంటల్లోకి నీరు చేరుతుండటంతో సాగు పనులు ఊపందుకుంటున్నాయి.

**పెరుగుతున్న సాగు విస్తీర్ణం..**

జిల్లా వ్యాప్తంగా వానాకాలంలో మొత్తం 11.60 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, కంది ఇతర పంటలు సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో పత్తి 5,47,735 ఎకరాలు, వరి 5,25,350 ఎకరాల్లో సాగు కానున్నట్లు అంచనా వేశారు. ఇప్పటివరకు పత్తి 5,42,641 ఎకరాల్లో, వరి 3.47లక్షల ఎకరాల్లో, కంది 1,541, మినుము 16, పెసర 166, ఎకరాల్లో ఇతర పంటలు రైతులు సాగు చేశారు. వరి సాగు ఇంకా రెండు లక్షల ఎకరాల్లో పెరిగే అవకాశం ఉంది. ఆగస్టు రెండో వారంలో ఆశించిన మేర వర్షాలు కురుస్తుండటంతో వరి సాగు పనులు వేగవంతమయ్యాయి. వర్షాలకు బోర్లు, బావుల నీరు తోడు కావటంతో రైతులు పొలాల దున్నకాల పనులను వేగవంతం చేశారు. కొందరు రైతులు ఇప్పటికే నాట్లు వేయగా.. పొలాలను సిద్ధం చేసుకున్న వారు నార్లు పోసుకోవటం, వెదజల్లే, డ్రమ్‌సీడర్, యంత్రాలతో నాటు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వకు, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు కాలువకు, వరద కాలువకు, మూసీ కాల్వలకు సాగునీటిని విడుదల చేస్తున్నారు. దీంతో వరినాటు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. కేవలం ఐదు రోజుల్లోనే రైతులు లక్ష ఎకరాల్లో నాట్లు వేసుకోవడం విశేషం. ఇప్పటివరకు రెండు 3.5లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. ఈ నెలాఖరు వరకు మరో రెండు లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేసుకోనున్నారు.

***నాన్ ఆయకట్టులో 90 శాతం పూర్తి..***

జిల్లాలోని నాన్ ఆయకట్టు మండలాల్లో ఇప్పటికే 90 శాతం వరకు వరి నట్లు పూర్తికాగా ఆయకట్టు ప్రాంతంలో 50 శాతం మాత్రమే రైతులు వరినాట్లు వేసుకున్నారు. ఈ సారి ఆయకట్టు ప్రాంతంలో వరి నాట్లు ఆలస్యమయ్యాయి. సాగునీరు విడుదలవుతున్న నేపథ్యంలో ఈ సారి అంచనాకు నుంచి వరి సాగయ్యే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ పేర్కొంటోంది. వ్యవసాయాధికారులు మాట్లాడుతూ వానాకాలం సాగుకు ఆగస్టు 20 వరకు అవకాశం ఉందన్నారు. వర్షాలు ఆలస్యం కావడంతో ప్రధాన పంటల సాగులో జాప్యమవుతోందన్నారు. మరి కొంత సమయం ఉన్నందున రైతులు

మిగతా 3లో

నల్గొండ ఉమ్మడి జిల్లాలో...

# వర్షాల కారణంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదు

- వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మూసి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత
- ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో





నల్గొండ జిల్లాలో వర్షాల కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదని, మూసి ప్రాజెక్టు గేట్లు ఎత్తిన కారణంగా జిల్లాలోని కేతేపల్లి, శాలిగౌరారం మండలాల్లోని ప్రభావిత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి

మిగతా 3లో

# గుట్టలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు వైద్యులు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అటెండెన్స్, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. ఈరోజు ఎంత మంది పేషెంట్లు ఓపి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రి లోఉన్న డాక్టర్, సిబ్బంది సరిగా కుంటున్నారా అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో ఈ ఆసుపత్రిలో ఎన్ని నార్మల్ డెలివరీలు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో కలెక్టర్ మాట్లాడారు, డాక్టర్లు, సిబ్బంది ఎలా స్పందించారని, ఏమైనా మిమ్మల్ని ఇబ్బంది పెట్టారా అని అడిగారు, పుట్టిన బేబీ, తల్లి, ఆరోగ్యంగా ఉన్నారా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే చూడాలన్నారు. ఆసుపత్రి వచ్చే గర్భిణీ స్త్రీలతో వైద్యాధికారులు వారితో మాట్లాడుతూ వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సూర్య విలేకరులు కావలెను

యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి స్టాఫ్ రిపోర్టర్, భువనగిరి రూరల్, ఆత్మకూర్ (ఎం), చౌటుప్పల్ రూరల్, ఆలేరు, రామన్నపేట, యాదగిరిగుట్ట టౌన్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, పాలకీడు, మద్దిరాల, ఆత్మకూరు (ఎస్), కోదాడ రూరల్, అర్వపల్లి, మఠంపల్లి, తుంగతుర్తి విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# సహకార సంఘాలు డిసీసీబీల పాలకవర్గాల పదవీ కాలం ఆరు నెలలు పొడిగింపు

– ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్‌గా కొనసాగనున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి

– ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలు, డిసీసీబీల పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ జి.ఓ.ఆర్ టీ నంబర్ :386ను గురువారం ఏపీసి కార్యదర్శి రఘునందనరావు ఉత్తర్వులు జారి చేశారు. దీంతో మరో ఆరు నెలలు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్‌గా కొనసాగనున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రదాన అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి కొనసాగనున్నారు. పదవి కాలం పొడిగింపు పై హర్షం వ్యక్తం చేసిన కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు డైరెక్టర్లు పదవీకాలం పొడిగింపుకు సహకరించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, జానా రెడ్డికి, ఉత్తంకుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా వరదలు వచ్చినా ఎలాంటి ప్రమాదం జరగకుండా

## నిలబడిన కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా మిర్యాలగూడలో కురించిన అకాల వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గ వ్యాప్తంగా



పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల లిఫ్ట్‌లను శుభ్రపరిచి వరదనీటిని మళ్ళించి జేసీబీలలో పని చేయించారు. అలాగే ప్రమాద కారంగా ఉన్న గుంతలను పూడ్చారు. వారి చర్యలకు ప్రజలు వారిని అభినందించారు.. గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు కానీ ఇప్పుడు అత్యవసర సమయంలో నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేసారు.

# యువజనల్లో చైతన్యం తెచ్చిన గొప్ప నాయకులు

## నేడు రాగిరెడ్డి వీరారెడ్డి వర్ధంతి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : యువజన సమస్యల పై రాజీలేని పోరాటాలు చేసి యువకుల్లో చైతన్యం నింపిన గొప్ప నాయకుడు రాగిరెడ్డి వీరారెడ్డి అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 44 సంవత్సరాల క్రితం భూస్వామ్యల చేతిలో హత్యకు గురయ్యారని చెప్పారు. నాడు యువకుల సమస్యల పరిష్కారంతోపాటు గ్రామంలో పేదలకు భూ పంపిణీ చేయాలని అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పేదల పక్షాన రాజీలేని పోరాటాలు నిర్వహించి అనేక సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించారని చెప్పారు. సిపిఎం పార్టీ, డివైఎఫ్ఐ సంఘం నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అనేక బలమైన ఉద్యమాలు చేశారని చెప్పారు. ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రజా, యువజన ఉద్య మాలు నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం వీరారెడ్డి 44వ వర్ధంతి నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. వర్ధంతి సభ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్, హౌసింగ్ బోర్డ్, బాధలపురం, అవంతిపురం, ఆలగడప మీదుగా రాయినిపాలెం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు నాయకులు శాఖ కార్యదర్శులు సభ్యులు సానుభూతిపరులు యువజనలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# గొంగిడి యూత్ ఐకాన్ ర్యాలీ విజయవంతం చేయండి

మోటకొండూర్, మేజర్‌న్యూస్ ః ఈనెల 16న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించబోయే యూత్ ఐకాన్ ర్యాలీని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నియోజక వర్గ యూత్ విభాగం అధ్యక్షులు బీసా కృష్ణం రాజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకుంఠ ద్వారం నుండి లక్ష్మినృసింహ స్వామి ఫంక్షన్ హాల్ వరకు సుమారు రెండు వేల మంది యూత్ ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు. యూత్, విద్యార్థి విభాగాల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం నూతన ఎస్సై అశోక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎగ్గడి కృష్ణ, మండల సెక్రటరీ ఎర్ర మల్లేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు యండి బురాన్, యూత్ నాయకులు పన్నాల నవీన్ రెడ్డి, బొట్ల శ్రీనివాస్, జివిలికపల్లి వెంకటేష్, దడిగె మధు, గంధమల్ల మధు, యూత్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగం జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరఫరా చేసే యూరియా పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తెలంగాణ రైతాంగం జీవితాలతో చెలగాటమాడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఖరీఫ్ సీజనల్‌లో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా అందుకు తగ్గట్టు కాకుండా తక్కువ సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తోంద న్నారు. తెలంగాణకు ఇవ్వాల్సిన యూరియాను తక్షణమే సరఫరా చేయాలని అందుకు తెలంగాణకు చెందిన ఎంపిలు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి దగ్గరకు వెళ్లి రాష్ట్ర రైతాంగ పరిస్థితి వివరించాలన్నారు. కార్యక్ర మంలో ఊదర వెంకన్న, కొమర్రాజు వెంకట్, పరికె భరత్, చింతకుంట్ల సైదులు, షేక్ సయ్యద్, కటిక అల్లాచారి, కుమ్మరికుంట వెంకటే శ్వర్లు, దస్తగిరి, గురుస్వామి పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పియస్ నూతన మండల కమిటీ ఎన్నిక



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : బొమ్మలరామారం లంబాడి హక్కుల పోరాట సమితి నూతన అధ్యక్షునిగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతి పరిధిలోని బోటిమీది తండాకి చెందిన ఇస్లావత్ కృష్ణ నాయక్‌ని ఆ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రసిడెంట్‌గా మాలోత్ నరేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ధీరావత్ స్వామి నాయక్ ఉపాధ్యక్షులుగా భాస్కర్ నాయక్, యువజన సంఘం అధ్యక్షులుగా మాలోతు పరమేష్ నాయక్,వర్కింగ్ ప్రసిడెంట్‌గా శ్రీకాంత్ నాయక్, విద్యార్థి సంఘం అధ్యక్షులుగా ధరావత్ దేవేందర్‌నాయక్,వర్కింగ్ ప్రసిడెంట్‌గా జయరాం నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ భూక్య సంతోష్‌నాయక్, రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు రవినాయక్, మాజీ ఎంపిటీసి శ్రీహరి నాయక్,శేఖర్‌నాయక్, లింగానాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు

హుజూర్ నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః గత రెండు రోజులు కురిసన భారీ వర్షాలకు మండలంలోని వేపలసింగారం గ్రామంలో కాల్వలు దెబ్బతినడంతో గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, బిల్ కలెక్టర్ మంగమ్మలు గ్రామపంచాయతీ సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.



# మైనర్ బాలిక పై లైంగికదాడి

**- నిందితుడికి ఉరిశిక్ష, లక్షపది వేలు జరిమానా**

**- నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు**

**- న్యాయం గెలిచింది**

**- ఆనందం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు**



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : 11 ఏళ్ల మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి ఉరిశిక్ష, లక్ష పదివేలు జరిమానా విధిస్తూ నలగొండ ఫోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. 2013లో మొహమీ ముక్రమ్ మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. బంధువుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది.10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. ఈ కేసులో నేరం రుజువు కావడంతో గురువారం పోక్సో కోర్టు ఇన్చార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. నిందితుడికి ఉరిశిక్ష విధించిన తీర్పుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తపరిచారు.

# వర్షాభావ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా అధికారులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని ఆయా గ్రామాల చెరువులు, వాగులు, వంకలు వరదమయమై పొంగిపొర్లుతున్నాయి. కాగా మండల పరిధిలోని గుండ్ల సింగారం వద్దగల సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై గల బ్రిడ్జి పై నుండి వరద ప్రవహిస్తుండడంతో ఆ బ్రిడ్జిని జడ్పీ సీఈవో, డిఎల్‌పిఓలు గురువారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని దుకాణాల సముదాయంలో త్రవ్విన ఘాతును, వర్షా కారణంగా శిథిలమైన గృహాలను,తాళ్ల సింగారం రోడ్డు డ్యామును పరిశీలించారు.తాళ్ల సింగారం చెరువు పూర్తిస్థాయిలో నిండి ఉన్నందున రోడ్డు డ్యామ్ మీదుగా నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలకు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రాకపోకలను నిలిపివేయాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి వెళ్ళకూడదని, విద్యుత్ స్తంభాల వద్ద,పెద్ద చెట్ల వద్ద, కాలువలు దాటే చోట ప్రజలు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎంపీఓ శశికళ, పిఆర్ఏఈ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం తుర్కపల్లి స్టేజి సమీపంలో నల్గొండ దేవర కొండ ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిల్ లిస్టు మృతి చెందారు. అనుముల మండలం మారేపల్లికి చెందిన గణపతి వెంకన్న(42) మక్కపల్లిలో జరిగిన బొడ్రాయి వేడుకలకు హాజరై తిరిగి మోటార్ సైకిల్ పై వస్తుండగా ఎదురుగా వస్తున్న గేదెను ఢీకొని పడిపోయాడు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఫిర్యాదు అందలేదు.

**గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో**

# విగ్రహాన్ని పరిశీలించిన గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశం గౌడ్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదుల్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు అయితగోని వెంకటేశం గౌడ్ ప్రధాన కార్యదర్శి రావుల సైదులు గౌడ్ పరిశీలించారు. వారు మా ట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, గుర్రంపూడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషదగిన విషయమని, మండల గౌడ సంఘం నాయకులు గౌడ సంఘం గ్రామస్తులు సహకరించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గౌడ సంఘం కులస్తుల సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషమని వారు తెలిపారు. ఈ నెల 18న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉండగా ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు. అయితగోని వెంకటేశం గౌడ్. ఈ సందర్బంగా ఆయ న మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు ముందుకొచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడవాలన్నదే తమ అభిమతన్నారు.

# ముమ్మరంగా వానాకాలం సాగు పనులు

*(మొదటిపేజీ తరువాయి)*

ఆందోళన చెందొద్దన్నారు. వరి నారు సిద్ధంగా లేని రైతులు.. మొలకెత్తిన విత్తనాలు, వెదజల్లే, డ్రమ్‌సీడ్ పద్ధతిలో వరి నాట్లు వేసుకోవచ్చని సూచించారు. వరి సాగు వీలు కాని వారు ఇతర పంటలను సాగు చేసుకోవచ్చన్నారు.

***రైతులను వేధిస్తున్న కూలీల కొరత..***

జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత వానాకాలం సీజన్లో వరినాట్లకు కూలీలు దొరకడం లేదు. కొన్ని ప్రాంతాల్లో చత్తీస్‌గడ్, ఒడిశా, బిహార్ రాష్ట్రాలకు చెందిన మగ కూలీలతో రైతులు వరినాట్లు వేయిస్తున్నారు. ఎకరాకు రూ.4 వేల నుంచి 5 వేల వరకు కూలీ చెల్లించాల్సి వస్తోంది. మరికొన్ని ప్రాంతాల్లో కూలీల కొరతను అధిగమించేందుకు రైతులు యాంత్రికరణ పద్ధతిన సాగు చేసుకుని ఖర్చు తగ్గించుకుంటున్నారు.

***అధికారుల సూచనలు పాటించాలి***

***జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్***

ఆయకట్టుకు సాగునీరు విడుదలవుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు వరకు రెండు లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేసుకునే అవకాశం ఉంది. రైతులు ఇప్పటికే వరి నార్లు పోసుకుని సిద్ధంగా ఉన్నారు. కూలీల కొరతను అధిగమించేందుకు వెదజల్లే, డ్రమ్ సీడర్, యంత్రాలు సాగు పద్ధతులను ఎంచుకోవాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి.

# వర్షాల కారణంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగలేదు

*(మొదటిపేజీ తరువాయి)*

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. భారీ వర్షాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాలోని పరిస్థితులను జిల్లా కలెక్టర్ మంత్రికి తెలియజేస్తూ మూసి ప్రాజెక్ట్ 15 గేట్లను ఎత్తివేసి నీటిని కిందికి వదలడం జరిగిందని దీనివల్ల భీమారంలో లెవెల్ కాజ్ వే బ్రిడ్జి పై నీరు పొంగి ప్రవహిస్తున్నందున అక్కడ ప్రజలు బ్రిడ్జిని దాటి వెళ్లే సాహసం చేయకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్లను అడ్డంగా ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు లేని కారణంగా పాఠశాలలకు సెలవు ప్రకటించే విషయం పై ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని, వర్షాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు రెవెన్యూ శాఖ మంత్రి స్పందిస్తూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కనిష్ట స్థాయిలో నీటిని విడుదల చేయాలని, ఒకే సారి ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే కాలువ తెగిపోయేందుకు ఆస్కారం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నీటి నియంత్రణ చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వర్షాల పై సమీక్షిస్తూ మరో రెండు, మూడు రోజులపాటు భారీ వర్షాలు రానున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్‌లోని టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 425 1442కు తెలియజేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేకించిలో లెవెల్ కాజ్‌వేల వద్ద ప్రజలు దాటి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వర్షాలు కురుస్తున్నందున రైతులకు అవసరమైన యూరియాను అందించేందుకు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు రక్షిత మంచి నీటిని సరఫరా చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడ తాగునీటి పైప్ లైన్ లీకేజీ వంటివి ఏర్పడకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ ఘాతం వల్ల పశువులు చనిపోకుండా, పొలాల వైపుకు పశువులు రాకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను వంగిపోయిన స్తంభాలు,వేలాడుతున్న వైర్లు ఉండకూడదని, ఉంటే వెంటనే వాటిని సరి చేయాలని, విద్యుత్ అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి 24 గంటలు అందుబాటులో ఉండాలని, వర్షాలు తగ్గిన తర్వాత సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పంచాయతీ అధికారితో పాటు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య లోపం లేకుండా చూడాలని ,ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు . జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ముఖ్యమైన శాఖల అధికారులు వారి సిబ్బందికి విధులను ఏర్పాటు చేసి డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద ప్రజలు దాటకుండా పోలీస్ సిబ్బందితో పాటు, పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాల కారణంగా ఎక్కడ ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కారక్టర్ తెలిపారు. అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన రెండు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో అనుకున్న దానికంటే ఎక్కువ వర్షం కురిసిందని, ఈరోజు, తిరిగి ఈ నెల 15 న కొన్ని జిల్లాలలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో ప్రజలకు సహాయక చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను ఎలాంటి నిధుల కొరతలేదని, ప్రతి జిల్లాకు కోటి రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఎక్కడైనా వర్షాల వల్ల రోడ్లు, విద్యుత్తు వంటి వాటికి అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించాలని, అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అవసరమైనచోట ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ టీములు సిద్ధం చేసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని, లో లెవల్ కాజ్ వేల వద్ద పోలీసు, ఇతర సిబ్బందిని ఆప్రమత్తంగా ఉంచాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల వారీగా తీసుకోవలసిన జాగ్రత్తల పై తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగవంతం పెంచాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగవంతం పెంచి, త్వరగా గృహప్రవేశం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏ దశల్లో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. లెంటల్ లెవెల్ వరకు పూర్తి అయి స్లాబ్ దశ వరకు పనులు జరుగుతున్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇప్పటివరకు బిల్లు పడిందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసుకొని పని పూర్తయిన వెంటనే ఫోటో దిగి అప్లోడ్ చేస్తే సోమవారం మీ అకౌంట్లో డబ్బులు పడతాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిందా అని,వస్తే సన్న బియ్యం ఇస్తున్నారా అని, బియ్యం ఎలా ఉన్నాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



తమ్మర వాగు వద్ద వరదను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపుకు గురైన ప్రాంతాలను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గురువారం సాయంత్రం పరిశీలించారు. తమ్మర వాగు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని మున్సిపల్ అధికారులు, రెవెన్యూ టిమ్‌తో కలిసి పరిశీలించారు. ముంపు ప్రాంత వాసులకు పునరావాసం కల్పించాలని మున్సిపల్ అధికారులను, రెవెన్యూ అధికారులను కోరారు. ముంపుకు గురైన ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరంకోదాడ సబ్ స్టేషన్‌ను సందర్శించి విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని, భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత ట్రాన్స్కో అధికారులతో సమీక్షా సమావేశం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిర్వహించారు. అక్కడి నుండి కోదాడ పట్టణం లోని షిర్డీ సాయినగర్‌లో వరద ప్రవాహ పరిస్థితుల గురించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆకాలనీ వాసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఏంట మున్సిపల్ కమిషనర్ రమాదేవి పాల్గొన్నారు.

# సునీతక్క జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

## సట్టు తిరుమలేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం రాజపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలకు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ పేర్కొన్నారు. గురువారం రాజపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు ఆలేరు నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత గొంగిడి సునీత మహేందర్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, సర్పంచ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జలసాధన సమితి అధ్యక్షుడు ఎర్ర గోగుల జశ్వంత్, సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్, భూపతి బాలరాజ్, ఉపేందర్ మురళి ఉన్నారు.

# రాహుల్ గాంధీని విమర్శించే అర్హత జగన్‌కు లేదు

## డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు



కోదాడ, మేజర్‌న్యూస్ : దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓట్ల కుంభకోణం పై పోరాడుతున్న రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్లో జరిగిన ఏకపక్ష ఎన్నికలపై మాట్లాడటం లేదని జగన్ విమర్శించడం హాస్యాస్పదమని డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. జగన్ లాంటి సైకో పార్టీకి దేశంలో ఏ పార్టీ అయినా మద్దతు ఇచ్చే వారు ఉన్నారా అని ప్రశ్నించారు. జగన్ లాంటి సైకో వ్యక్తికి మరో సైకో వ్యక్తి ప్రపంచంలో నార్త్ కొరియా అధ్యక్షుడు కిము మాత్రమేనని ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మాని రాజకీయాలు మానేసుకొని వ్యాపారాలు చేసుకోవాలని హితవు పలికారు.


# మృతుడి కుటుంబానికి బియ్యం అందచేత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన చిమట గురవయ్య ఇటీవల మరణించడం జరిగింది. గురువారం మాజీ గ్రామ సర్పంచ్ షేక్ సలీమా వంద కేజీల బియ్యాన్ని గురవయ్య కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో షేక్ అలీ, కాసాని గోపాల్, చిమట సైదులు, చిమట నాగరాజు,మీగడ రోషయ్య,చిమట వీరస్వామి, కీర్తి, వీరబాబు, సతీష్, చిమట వినోద్, కుక్కడపు శివ, గండు అంజయ్య, గూడెపు కాశయ్య పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలు

## స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీలను నిర్వహించనున్నట్టు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పేర్కొన్నారు. 6 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని ప్రకటించారు. "భారత స్వాతంత్ర్య సముపార్జన సాధనలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పాత్ర ద రోల్ ఆఫ్ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ఆన్ అటెయినింగ్ ఫ్రీడమ్ ఫర్ ఇండియా అంశంపై ఆరు ఏ-4 సైజ్ పేపర్‌లకు మించకుండా ఇంటి వద్ద నుంచి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వ్యాసం రాసి తమకు పంపాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి బహుమతులు అందజేయనున్నట్టు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. వ్యాసాలు రాసిన అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సంబంధిత తరగతి ఉపాధ్యాయుడు తల్లిదండ్రులచే ధ్రువీకరణ చేయించుకున్న వ్యాసాలను న్యూ మున్సిపల్ కాంప్లెక్స్‌లో డైమండ్ బేకరీ పక్కన ఉన్న ఎం.ఎస్. మొబైల్స్‌లో ఆగస్టు 16వ తేదీ సాయంత్రం 7 గంటల లోపు అందజేయాలని కోరారు. వ్యాసం రాసిన పేపర్ పై భాగంపై పేరు, తండ్రి పేరు, తరగతి, ఫోన్ నెంబర్, స్కూల్ పేరు, పాఠశాల నెంబర్ కచ్చితంగా రాయాలని కోరారు. ఉత్తమ వ్యాసాలను అందించిన విద్యార్థులకు జ్ఞాపికలు, పతకాలను అందజేయనున్నట్టు హమీద్ షేక్ పేర్కొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎలగలగూడెం గ్రామానికి చెందిన జాల లింగయ్య మేనల్లుడు నార్కట్‌పల్లి మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన యాదమ్మ లింగస్వామి తండ్రి నర్సింహ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్, హైదరాబాద్ నందు వైద్య చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్య చికిత్స కోసం ఇట్టి విషయం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వం నుండి 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్ఓసిని మంజూరు చేయించి, మంజూరి లెటర్‌ను గురువారం కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో గురిజ రామచంద్రం, తీర్పారి వెంకటేశ్వర్లు, బోల్గురి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

# అతి భారీ వర్షాలు వచ్చినా ప్రజలకు ఇబ్బంది కలగవద్దు

## అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసినా జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్‌పి కె నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని బుధవారం 17 మంది ఫోన్ చేసి సమస్య తెలియజేయగా అన్ని పరిష్కరించామని ఇలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మరో 48 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న పాత ఇండ్లను గుర్తించి అందులో ఉంటున్న ప్రజలను రెవెన్యూ, పంచాయితీరాజ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ వారికి రిలీఫ్ క్యాంపులోకి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి అప్పారావు, ఆర్‌డిఓ వేణుమాధవ్, డిపిఓ యాదగిరి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ సీతారామయ్య, పిఆర్‌ఈఈ మాధవి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్‌లతోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రజలు వరదల బారిన పడకుండా జాగ్రత్తగా వుండాలి

## యస్.ఐ బాల్‌రాజు



డిండి, మేజర్‌న్యూస్ ; గత వారం రోజులుగా కురుస్తున్న బారి వర్షాల కారనంగా మండల పరదిలో ప్రజలు ముఖ్యంగా రైతులు తమతమ పోలాల వద్ద అప్రత్తంగా వుండాలని , వరదల్లో చిక్కుకొవద్దని ప్రమాదాలకు దూరంగా వుండాలని డిండి యస్.ఐ బాలకృష్ణ మండల ప్రజలకు సూచించారు. ఆయన గురువారం డిండి ప్రాజేక్టు పోంగి పొర్లడంతో అక్కడ ఏ లాంటి ప్రమాదకర సంఘటనలు చోటుచేసుకోకుండా తమ పోలీస్ సిబ్బందిని ఎర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు విలేకర్లతో తెలిపారు. ప్రాజేక్టును సందర్శించుకునే సందర్శకులు అదికారులు పెట్టిన సూచనలు పాటిస్తు పోలీస్‌వారితో ప్రాజేక్టు సిబ్బందితో సహాకరించాలని కోరారు . ప్రజలు ఎవరుకూడా గ్రామాల్లో విద్యుత్ స్తంబాల వద్దకు వెల్ల ద్దని, పారే వాగు వంకల వద్ద జాగ్రత్తగా వుండాలని, పిల్లలను వరదల వద్దకు, వర్షంలో బైయటికి పంపవద్దని ఆయన హెచ్చరించారు. ఎక్కడ ఏలాంటి సంఘటనలు జరిగినా ప్రజలు అదికారులకు, మాకు సమాచారం ఇవ్వాలని కోరారు

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - రేషన్ బియ్యం, ఇసుక, మట్టి, యూరియా అక్రమ రవాణా కాకుండా నిత్యం ఎమ్మార్వో పర్యవేక్షణ చేయాలనీ ఆదేశాలు





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ అంతర్రాష్ట్ర సరిహద్దు దామరచర్ల మండలంలో గల వాడపల్లి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ మీదుగా బియ్యం, ఇసుక, యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు.వాడపల్లి చెక్ పోస్ట్ తో పాటుగా అన్ని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్ట్‌లలో పటిష్ట నిఘా పెట్టాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమంగా వెళ్ళడానికి వీలులేదని, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సన్న బియ్యం అక్రమంగా రవాణా కాకూడదని,ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్ పోస్ట్ మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని,అవి ఎక్కడినుండి తీసుకువెళ్తున్నారో వాటి సంచుల బ్యాచులతో సహా తనిఖీ చేయాలని చెప్పారు.జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా బయటకు వెళ్లకూడదని ఆదేశించారు.తరచు చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేయాలని స్థానిక దామరచర్ల తహసీల్దార్ ను ఆదేశించారు.ఇసుక, మట్టి,సన్న బియ్యం రవాణా పట్ల అప్రమత్తంగా ఉంటూ సరిహద్దులు దాటి అవతలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దామరచర్ల మండలంలో గల ఇర్కిగూడెం వద్ద గల కృష్ణ నది ప్రవాహాన్ని పరిశీలించారు.రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇర్కిగూడెం ఘాటు వద్ద చేపలు పట్టేందుకు మత్స్యకారులు లోపలికి ఎవరు వెళ్ళవద్దని చెప్పారు.ఘాట్ లోపలికి ఎవరు దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు.రానున్న రెండు మూడు రోజులు ఎవరు నీటిలోకి దిగకుండా అప్రమత్తం చేయాలని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,సహాయ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ జవహర్ లాల్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

### బోనాల ఉత్సవాలు








చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ది అకాడమిక్ డైరెక్టర్ కాజా నవాజ్ మాట్లాడుతూ తెలంగాణలో కృష్ణాష్టమి వేడుకలు, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం మా స్కూల్లో నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు వుట్లుగొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల వేషదారనులు పలువురునీ ఆకట్టుకున్నాయి.

# నూతన వధూవరుల వివాహ వేడుకలో ఆశీర్వదించిన ప్రముఖులు



తుర్కపల్లి, మేజర్ న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మేనకోడలు నెవూరి శివాని రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూ వరులను రాజకీయ ప్రముఖులు పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,రాష్ట్ర మహిళా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ఆర్టిఐ కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, మోసిన పర్వీన, దేశాల భూపాల్, మీర్ల వైష్ణవి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,యాదగిరిగుట్ట దేవస్థాన ఈ ఈ ఊడెపు రామారావు ,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పెండెం శ్రీనివాస్, తహసిల్దార్ దేశ నాయక్, ఎస్సై తక్యుద్దీన్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పడాల చంద్రం, డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలగల రాజయ్య, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి బోరెడ్డి ఉపేందర్ రెడ్డి, జర్నలిస్టులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా నాయకులు

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా దేవేందర్ విందు దంపతుల చి" మణిదీప్ చి "ల" సౌ" మేఘన సాయి వివాహము సామ సరస్వతి చంపాపేట్ హైదరాబాద్ ఫంక్షన్ హాల్‌లో నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా నాయకులు వీరమల్ల కృష్ణయ్య, నామ లింగయ్య, శ్రీపతి శ్రీను, నామ సూర్య కుమార్, చెల్లి మౌనిక బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షంతో మత్స్య సొసైటీలకు అపార నష్టం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతూ ఊర చెరువుల్లో నీటి ఉధృతితో మత్స్య సంపద కొట్టుకపోయిందని సంవత్సరం కష్టపడి పెంచిన చేపలు పోతుంటే చూస్తూ ఏమిచేయలేని దుస్థితిలో మత్స్య సొసైటీలు ఉన్నాయని ప్రభుత్వం మత్స్య సొసైటీలను ఆదుకోవాలని జిల్లా మత్స్య సహకార సంఘం డైరక్టర్ పేరబోయిన వీరయ్య గురువారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సహకారంతో మత్స్య పెంపకాలు, అమ్మకాలతోనే జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు సంవత్సర కాలపు జీవనోపాధి పోయినట్లే అయిందని, వ్యవసాయ రైతు మాదిరిగినే పంట పంట నష్టపోయినట్లు గుర్తించి ప్రభుత్వం చెల్లించే ఫీజును మాఫీ చేయాలని జిల్లాలో సొసైటీలను ఆదుకోవాలని కోరారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః మున్సిపాలిటి పరిధిలోని ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి కోరారు. వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం74వ రోజు మున్సిపాలిటి పరిధిలోని 4వ వార్డులో వార్డు ప్రజలకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీపై అవగాహన కల్పించారు.డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడేను డ్రై డేగా పాటించాలని వార్డు ప్రజలకు సూచించారు. మున్సిపల్ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన కనగల్..





కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రావనమాసం(ఊర) బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. డుప్పచప్పుళ్ల నడుమ బోనాలను ఊరేగింపు నిర్వహించి ఆయా గ్రామ దేవతలకు బోనంను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మరి కొంద మంది భక్తులు చీరేసారేలు ముత్యాలమ్మకు సమర్పించి గ్రామాల్లో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లపాపలను చల్లగా చూడాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నర్సింగు మురళీధర్‌గౌడ్, కృష్ణయ్యగౌడ్, నర్సింహ్మ, చిట్ల లింగయ్య, నర్సింగు రజీని, జానయ్యగౌడ్, మట్టపల్లి సైదులు గౌడ్, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## రైతులు వడ్డీ రాయితీలను పొందాలి

### - పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః దీర్ఘకాలిక రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీలను పొందాలని రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కోరారు. గురువారం మండల పరిదిలోని కీతవారిగూడెంలోని పిఏసిఎస్‌లో దీర్ఘకాలిక రుణాలు మంజూరైన రైతులకు రూ.20 లక్షల చెక్కును ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సభ్యులకు క్రాప్‌లోన్ రూ.35 లక్షల వరకు మంజూరు అయ్యాయని, దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న సంఘ పరిధిలోని రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరక్టర్ బాల్దూరి అంజయ్య, సీఈవో నిడిగొండ కనకయ్య, పాలేల్లి అంజయ్య, కాట్రేవుల లక్ష్మయ్య,ముత్తినేని సోమయ్య,షేక్ హుస్సేన్, రైతులు ప్రభాకర్‌రెడ్డి, కోల శ్రీను, ఉపేందర్, కీత తిరుమల, సోమమ్మ పాల్గొన్నారు.

## మహానీయుల చిత్రపటాల బహుకరణ



నాగారం మేజర్ న్యూస్ ః నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సంపేట వీరభద్రం మరియు వారి కుమారుల సహకారంతో స్వచ్ఛందంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి మహానీయుల చిత్రపటాలను కార్యదర్శి అరుణ్‌కుమార్‌కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా గ్రామానికి తన వంతుగా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం వారిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాక లింగమల్లు, దేవరకొండ నవీన్, రావుల వినయ్, జానయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్, నాగరాజు, గణేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర వడ్డెర సంఘం మేలుకొలుపు అధ్యక్షులు బాలకృష్ణ

తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం మేలుకొలుపు అధ్యక్షులు బాలకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేశారని అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం సుమారు తెలంగాణ స్టేట్‌లో



25 లక్షల నుండి 30 లక్షల జనాభా ఉన్న వడ్డెరలు ఒక ఎమ్మెల్యే గాని ఒక మంత్రి గాని లేకపోవడం అత్యంత బాధాకరం అని తెలిపారు. రాజకీయ పార్టీలు వడ్డెర నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్, రాజు, గొలుసుల మహేష్, సైదులు, రామచంద్రు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తిరంగ్ యాత్ర



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకోని తిరుమలగిరి పట్టణంలో బిజెపి నాయకులు తిరంగ్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు వేల్పుల బంగారు రాజు, టౌన్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి కూరాకుల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొండ సోమయ్య, బొల్లు మల్లయ్య, మూల వెంకట్‌రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, నిర్మల మల్లయ్య, వేల్పుల రమేష్, శ్యామ్‌శెట్టి శ్యామ్, శ్యామ్‌శెట్టి సిద్ధార్థ, అయిత శ్రీనివాస్, చీమల సోమయ్య, బెల్లి కొమరయ్య, రూపాని వెంకన్న, నాగులగాని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వన్‌టైం సెటిల్‌మెంట్‌ను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉన్న మొండి బకాయిలపై ఈ నెల 20వ తేదీన హనుమకొండ డివిజనల్ మేనేజర్ సమక్షంలో ఒకేసారి చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు మండలంలోని కల్మల్‌చెర్వు కెనరా బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంకు మేనేజర్ వేణుకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః మండలంలోని కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,చెరువులు పొంగిపొర్లు తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.మండల పరిధిలోని తాళ్ల మల్కాపురం,పొనుగోడు,అబ్బిరెడ్డిగూడెం గ్రామాలలో వాగులు వరదనీటితో ప్రవహిస్తు ఒడటంతో ప్రజలు నిత్యవసర పనులకు తప్పనిసరి పరిస్థితుల్లో పదికిలోమీటర్లు వేరే మార్గం ద్వారా వెళ్లవలసి వస్తుంది. మండలంలో ఇప్పటి వరకు గారకుంటతండా,పరెడ్డిగూడెం గ్రామాలలో ఇండ్లు కూలిపోయినాయి.వ్యవసాయ పనులకు రైతులు, రైతుకూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఆధారాలతో దొంగ ఓట్లను బయటపెట్టిన రాహుల్ గాంధీ

### ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి

### "దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిరసన"



నల్లగొండ ప్రతినిధి, మేజర్న్యూస్ : దొంగ ఓట్లతో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు దొంగ ఓట్లపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలో నిరసన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి ఎన్జీ కళాశాల వద్ద రోడ్డుపై నిరసన వ్యక్తం చేసి ప్లే కార్డులు ప్రదర్శించారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దొంగబట్టతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం లాంటిదని అన్నారు. ఒక్క అడ్రస్తో వందలాదిమందికి ఓటు హక్కు కల్పించి ఓటు వేయించారని ఆరోపించారు. దొంగ ఓట్లన్నీ బిజెపి నాయకులే నమోదు చేయించారని ధ్వజమెత్తారు. ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆధారాలతో సహా వీటిని బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో దొంగ ఓట్లను నమోదు చేయించారని తెలిపారు. బిజెపి నాయకులు ప్రజాస్వామ్యానికే తూట్లు పొడిచే విధంగా వ్యవహరించారని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలలో బ్యాలెట్ ఓటింగ్ నడుస్తుందని అన్నారు. దొంగ ఓట్లతో, ఈవీఎంల ట్యాంపరింగ్తో కేంద్రంలో బిజెపి మూడోసారి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు.కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఓట్ల మధ్య ఓట్ల శాతం కొద్ది మాత్రమే తేడా ఉందని అన్నారు.ఈసీతో బిజెపి కుమ్మక్కై దొంగ ఓట్లు వేస్తున్నారని గతంలోనే రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందన్నారు. ఇప్పుడు అదే నిజమైందని పేర్కొన్నారు. దీనిపై ఈసీ కూడా ఇప్పటివరకు సమాధానం చెప్పకుండా దాటవేస్తుందని ఆరోపించారు. ఓట్లకు సంబంధించి డిజిటల్ డేటాను ఇవ్వకుండా ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు.దొంగ ఓట్లపై ఇప్పటికైనా కమిషన్ వేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.బిజెపి కేవలం దొంగ ఓట్లతో మాత్రమే అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, గాజుల సుకన్య, నల్లగొండ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య రెడ్డి సరస్వతి,ఎగ్గడి సుజాత, రాష్ట్ర కార్యదర్శి షేక్ జాను, జిల్లా కార్యదర్శి జక్కలి లలిత, జిల్లా జిల్లా ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకి, జిల్లా కార్యదర్శి సదాలక్ష్మి,ఈ. రుద్రమ్మ, నిర్మల, పందిరి రాధ, జుబేదా బేగం, కారింగు పల్లవి, నవనీత, బొబ్బిలి స్వరూప రెడ్డి, పుష్పలత, వెంకటమ్మ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న డిండి ప్రాజేక్టు

### వరద పేరేగే ఆవకాశాలున్నవన్న అదికారులు

### ఆనందాన్ని వ్యక్తం చేసిన రైతులు





డిండి, మేజర్న్యూస్ ; గత వారం రోజులుగా ప్రాజేక్టు పై భాగంలో కురుస్తన్న బారి వర్షాల మూలంగా, ముఖ్యంగా బుదవారం రాత్రి ప్రాజేక్టు పై ప్రాంతమైన పాలమూర్, నాగర్కర్నూల్ జిల్లాల ప్రాంతాల్లో అతి బారి వర్షాలు కురువడంతో డిండి ప్రాజేక్టులోనికి వరద నీరు బారిగా వచ్చి చేరిందని, దానితో గురువారం ఉదయం 7 గం॥ల సమయంలో 32 పీట్లు వున్న ప్రాజేకు నీటి లేవల్ మద్యాహన్నం 2 గంటలలకు ఓవర్ప్లో కావడం 8 గంటల లోపు దాదాపుగా 4 పీట్ల నీరు వచ్చి చేరడంతో ప్రాజేక్టు పొంగి పేర్లడం మామూలు విషయం కాదాంటారు విశ్లేశకులు. ప్రాజేక్టు పూర్తి సామర్ద్యం 36 పీట్ల అవడంతో పై బాగం పేర్గడం అంత తేలికకాదని ఇంకా రెండు రోజులు పట్టవచ్చని అదికారులు, రైతులు, నాయ కులు అంచనాలు వేశారు. ఇంకా రెండు రోజులు బారి వర్షాలు కురిసే ఆవకాశాలున్నందున ప్రాజేక్టులోని పెద్ద ఎత్తున నీరు చేరే ఆవకాశాలున్నాయని, కాని దానికి తగిన విదంగా సంబదిత అదికారులు, జాగ్రత్తలు తీసుకొవల్సి వుందని, ప్రాజేక్టు వద్ద సందర్శకులకు అంతరాయం లేకుండా, అనుకోని ప్రమాదాలు జర్గకుండ తగు జాగ్రత్త లు తీసుకొవాలని పలువురు కొరుతున్నారు. ప్రాజేక్టు ఎ.ఇ పరమేష్ వివరణ ఇస్తు, ప్రాజేక్టులోనికి ప్రతి సేకను కు 4000 క్యుసెక్కుల వరద నీరు వస్తుందని. పూర్తి సామర్ద్యం నిండినందున పై నుండి వచ్చే వరద నీరు క్రిందికి వెల్లే ఆవకాశాలున్నాయని, ఏలాంటి సంగటనలు జర్గకుండా తగు జాగ్రత్తలు, తీసుకుంటు సిబ్బందిని వుంచామని, సందర్శకులు, రైతులు సిబ్బందితో సహకరించాలని ఆయన కోరారు. రెండు లేదా మూడు రోజులపాటు వరదలు వచ్చే ఆవకాశాలున్నాయని తెలిపారు. మండల పరిదిలో అన్ని చేరువులు, కుంటలు నిండాయని, ఎక్కడైన నిండని కుంటలు, చేరువులు వుంటే వెంటనే నింపుతామని తెలిపారు.

# స్వామివారి సేవలో ఎమ్మెల్యే



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న మాధవరం కృష్ణారావు శాసనసభ్యులు కూకట్పల్లి వీరికి కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఐఏఎస్ వీరి ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు గావింపబడినవి. వీరికి వేద మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదము అందజేసిన ఆలయ అధికారులు.

# గంజాయి సరదాగా సేవించినా జైలుకే'

### డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*



నల్గొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో మెరుపు దాడులలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న పట్టుబడిన 10 మంది యువకులను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు డి.ఎస్.పి తెలిపారు. రూ.30,000/-లు విలువ చేసే 1.65 కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి సేవిస్తున్న, అమ్ముచున్న నలుగురిని రిమాండ్ చేసి జైలుకు పంపగా గంజాయి సేవించిన 6 గురికి రిహాబిటేషన్ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఆస్తి సంబందిత నేరాలను అరికట్టుట, చేధించుటలో భాగంగా నల్గొండ జిల్లా యస్.పి. శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో నల్గొండ కె.శివ రాం రెడ్డి ఆద్వర్యంలో మేరకు ఈనెల 13 సాయంత్రం సమయములో నల్గొండ 1 టౌన్ ఎస్ఐ సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ పట్టణము మునుగోడ్ రోడ్ లో గంజాయి సేవిస్తూ, అమ్ముచున్న నలుగురిని, మిర్యాలగూడ రోడ్డులో జూబ్లీ హీల్స్ కాలనీ సమీపమున గంజాయి సేవిస్తున్న ఆరుగురిని పట్టుబడి చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నమ్మదగిని సమాచారము మేరకు 13 సాయంత్రం నల్గొండ 1 టౌన్ ఎస్ఐ జె.గోపాల్ రావు సిబ్బంది వెంకటయ్య, వెంకటేశ్వర్లు, పిసి ఆంజనేయులు, డబ్ల్యూపిసి రమాదేవి, డబ్ల్యూపిసి మహేశ్వరి, శ్రీనివాస్లతో నల్గొండ పట్టణము మునుగోడ్ రోడ్ లో 6 గురు వ్యక్తులు గంజాయి సేవిస్తుండగా పట్టుబడి చేయనైనది. గంజాయి సేవింస్తున్న 6 గురు నిందితుల రిహాబిటేషన్ సెంటర్కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. డయల్ 100, 8712670141 ద్వారా లేదా నేరుగా మా పోలీసు సిబ్బందికిలకు తెలియజేయవచ్చుని సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.

# ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా ఏర్పడిన గుంత



నూతనకల్, మేజర్న్యూస్ : మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రహదారి పక్కన (అమీర్ ఇంటి ముందు) గుంత ఏర్పడడంతో అక్కడ ఎలాంటి సూచిక బోర్డులు కూడా పెట్టకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి మరమ్మ తులు చేపట్టాలని, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని వారు కోరారు.